## క్లుప్తంగా

### నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

**చిన్నచింతకుంట:** వినాయక నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్‌ఐ ఆర్ శేఖర్ తెలిపారు. మంగళవారం చిన్నచింతకుంట పోలీస్ స్టేషన్‌లో మండపాల నిర్వాహకులకు, వివిధ మతాల పెద్దలకు శాంతి సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో నిమజ్జన ఊరేగింపు శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. చెరువుల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఊరేగింపులో డీజేలు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

### 12 నుంచి మండలస్థాయి పోటీలు

**గండేడ్:** మండల స్థాయి క్రీడా పోటీలు ఈనెల 12, 13 తేదీల్లో నిర్వహించనున్నట్లు మండల ఎస్‌జీఎఫ్ కన్వీనర్, పీడీ రాములు తెలిపారు. అండర్ 14, అండర్ 17 బాల బాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఈ పోటీలు ఉంటాయన్నారు. మండల పరిధిలోని విద్యార్థులు పాల్గొనాలని సూచించారు.

### కరపత్రం ఆవిష్కరణ

**మహబూబ్‌నగర్ రూరల్:** తెలంగాణ నాస్తిక సమాజం ఆధ్వర్యంలో.. నాస్తిక అధ్యయన తరగతుల కరపత్రాలను మంగళవారం క్రిష్టియన్ పల్లి సమీపంలోని మహామాయ గౌతమ్ బుద్ధ విహార్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జనార్దన్, ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్ మాట్లాడారు. తరగతులు ఈనెల 15న హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో ఉన్న ఏఐటీయూసీ కార్యాలయంలో ఉంటాయని తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### పారిశుద్ధ్యంపై పర్యవేక్షణ అవసరం



**నవాబుపేట:** పారిశుద్ధ్యంపై పర్యవేక్షణ అవసరమని.. పంచాయతీ అధికారులు నిరంతరం పని చేస్తూనే ఉండాలని ఎంపీడీఓ జయరాంనాయక్ అన్నారు. మంగళవారం మండల అధికారులతో కలిసి కేశవరావుపల్లి, తిమ్మయ్యపల్లి, దేపల్లి, పుట్టోనిపల్లి గ్రామాల్లో పర్యటించారు. ప్రజలకు పారిశుద్ధ్య సంబంధ విషయాలపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ఆయా గ్రామాల్లో పంచాయతీ రికార్డులు పరిశీలించారు. ఈఓపీఆర్‌డీ బద్రునాయక్, ఏపీఓ జ్యోతి, క్రాంతి ఉన్నారు.

### వేములలో క్షయ నిర్ధారణ పరీక్షలు



**మిడ్జిల్:** మండల పరిధిలోని వేముల సబ్‌సెంటర్‌లో మంగళవారం క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారి శివకాంత్ తెలిపారు. శిబిరంలో మొత్తం 125 మంది రాగా.. అనుమానం ఉన్న 45 మందికి తెమడ పరీక్షలు చేసినట్లు వివరించారు. అవసరమైన వారికి ఉచితంగా 6నెలల పాటు మందులు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. డాక్టర్ రిషికేశ్, యాసిన్, దేవయ్య, జంగయ్య పాల్గొన్నారు.

### పార్టీని బలోపేతం చేయాలి

**దేవరకద్ర:** నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ మంగళవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా తెలంగాణ పీసీసీ పగ్గాలు చేపట్టడంపై శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించారు. తిరుమల ప్రసాదం అందజేశారు. తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు.



మహ్మదాబాద్ అల్లూరి యువజన సంఘం ఆధ్వర్యంలో..



జడ్చర్ల శివగంగ అపార్ట్‌మెంట్‌లో..



జడ్చర్ల త్రిశూల్‌నగర్‌లో..



వెన్నాచేడ్ మోడల్ స్కూల్‌లో..



కౌకుంట్ల మండల కేంద్రంలో..

# మట్టి గణపయ్యకు జేజేలు

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాలు పర్యావరణానికి ఎంతగా నష్టం కలిగిస్తాయో తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు మట్టి గణపతిని పూజించాలని అవగాహన కల్పిస్తున్నాయి. అయితే ఇప్పటికీ చాలామంది ఆ దిశగా అడుగులు వేయడం లేదు. కానీ కొందరు యువత మాత్రం పర్యావరణ పరిరక్షణలో తాము సైతం అంటూ ముందుకు వస్తున్నారు. తమ సంఘాల ఆధ్వర్యంలో ఏళ్ల నుంచి మట్టి గణపతిని కొలుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. అందరూ ఆ దిశగా అడుగులు వేయాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ సారి ఆయా చోట్ల ఆకర్షణీయంగా ఏర్పాటు చేసిన పలు మట్టి గణపయ్యల చిత్రాలు ఇలా..

– సాక్షినెట్‌వర్క్



జిల్లా కేంద్రంలోని షాషాబ్ గుట్టలో పంచముఖ మట్టి గణనాథుడు




కలెక్టరేట్‌లో నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతి



జడ్చర్ల గౌరీశంకర్ కాలనీలో..



రాచాల నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో..



జడ్చర్ల గోర్తినేయూత్ ఆధ్వర్యంలో..



జడ్చర్ల వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక మట్టి విగ్రహం



దేవరకద్ర వీరప్పయ్యస్వామి ఆలయంలో..

### విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి



**మిడ్జిల్:** మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలను మంగళవారం సాయంత్రం జిల్లా విద్యాధికారి రవీందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులలో విద్యార్థులను వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగారు. ఉపాధ్యాయుల బోధనను పరిశీలించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన నిర్వహించాలని సూచించారు. పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యార్థులను ఇప్పటినుంచే సన్నద్ధం చేయాలని సూచించారు. ఆయన వెంట ఎంఈఓ మంజులాదేవి ఉన్నారు.

### వృథాగా మిషన్ భగీరథ నీరు



**రాజాపూర్:** మండల పరిధిలోని ముదిరెడ్డిపల్లి వద్ద కొన్ని రోజులుగా మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ ఏర్పడంతో తాగునీరు వృథాగా పారుతోంది. జాతీయ రహదారిపక్కనే ఉన్న ఓ టైర్ పంక్చర్ దుకాణం ముందు నుంచి నీరు వెళ్తోంది. నెలలు గడుస్తున్నా సంబంధిత అధికారుల పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి పైప్‌లైన్ లీకేజీ వద్ద మరమ్మతు చేపట్టాలని.. తాగునీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### పకడ్బందీగా ఇంటింటి ఓటర్ల సర్వే



**చిన్నచింతకుంట:** ఇంటింటా ఓటర్ల జాబితా సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని తహసీల్దార్ సి. కృష్ణయ్య తెలిపారు. మంగళవారం అమ్మపురంలో సర్వే సందర్భంగా మాట్లాడారు. వివరాలు సేకరించి నమోదు చేశారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించి ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ శశి తదితరులు పాల్గొన్నారు.

## వరసిద్ధి గణపతి అనుగ్రహం అందరిపై ఉండాలి



క్యాంపు కార్యాలయంలో మట్టి గణపతి వద్ద భజనలు చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**స్టేషన్ మహబూబ్‌నగర్:** వరసిద్ధి గణపతి అనుగ్రహం మనందరిపై ఉండాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో ఆయా కాలనీల్లో ప్రతిష్ఠించిన వినాయకుడి విగ్రహాల వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హన్వాడ మండలం బుద్దారం గ్రామానికి చెందిన భజన మండలి సభ్యులు భజనలు ఆలపించారు. కార్యక్రమంలో మనోహర్, సుధాకర్‌రెడ్డి, రాఘవేందర్, వెంకటయ్య, బాలయ్య, శివప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

**జడ్చర్ల టౌన్:** నిరుపేదలకు ప్రభుత్వం వెంటనే ఇళ్లు కట్టించి ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కిల్లెగోపాల్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గంగాపురం గ్రామంలో నిర్వహించి మహాసభలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ఉన్న సీసీరోడ్లు, వీధిలైట్లు, అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు, ప్రాథమిక పాఠశాలల భవనాల వంటి సమస్యలు తీర్చాలన్నారు. దళితులు, బీసీలు, బలహీనవర్గాల ప్రజల సమస్యలు ఎక్కడికక్కడ చెత్తలా పేరుకు పోయాయని, అట్టి సమస్యల పరిష్కారం కోసం సీపీఎం గ్రామశాఖల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహిస్తుందన్నారు. రైతుల సమస్యలపై పోరాటం సాగిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు సత్తయ్య, నర్సింహ, భీమయ్య, రాంచంద్రయ్య, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జగన్ పాల్గొన్నారు. అదేవిధంగా సీపీఎం గంగాపురం గ్రామ కార్యదర్శిగా లక్ష్మీదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆమె ఎన్నికపై జిల్లా కార్యదర్శి రాములు, కార్యదర్శి వర్గసభ్యుడు కిల్లెగోపాల్‌లు ప్రకటన చేశారు.

## చెరువుల వద్ద మరమ్మతు పనులు



పనులు చేయిస్తున్న అధికారులు

**నవాబుపేట:** మండల పరిధిలోని కూచూర్ చిన్నచెరువు లీకేజీతో నీరు వృథాగా పోతుండటంతో గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో మంగళవారం ఇరిగేషన్ డీఈ నారాయణ ఆధ్వర్యంలో లీకేజీ వద్ద మరమ్మతు పనులు చేశారు. గత ఏడాది సైతం చెరువు లీకేజీ కాగా అప్పట్లో తాత్కాలిక ఏర్పాట్లు చేసిన అధికారులు.. తాజాగా సైతం తాత్కాలిక పనులే చేయడం గమనార్హం.

**ఊర చెరువు కట్టకు..**

**అడ్డాకుల:** మూసాపేట మండలం పోల్కంపల్లి శివారులోని ఊర చెరువు కట్టకు సోమవారం రాత్రి మరమ్మతు చేయించారు. ప్రస్తుతం చెరువు పూర్తి స్థాయిలో నిండగా చెరువు తూము వద్ద రంధ్రం ఏర్పడి నీళ్లు లీకవుతుండటాన్ని రైతులు గుర్తించి గ్రామస్తులకు సమాచారం చేరవేశారు. మాజీ సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి స్పందించి నీటిపారుదలశాఖ అధికారులను పిలిచి తన యంత్రాలు, టిప్పర్లతో కట్టకు మరమ్మతు పనులు చేయించారు. బీఆర్‌ఎస్ నాయకులు ఇంద్రయ్యసాగర్, లక్ష్మీనర్సింహ్మాయాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి, కొండయ్య, అనిల్‌లు చెరువు కట్ట మరమ్మతు పనులను పరిశీలించారు. రాత్రికి రాత్రే కట్టకు మరమ్మతు పనులు పూర్తవడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. సకాలంలో స్పందించి చెరువు కట్టకు మరమ్మతు పనులు చేయించిన మాజీ సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

### వినాయక నిమజ్జనం

**మహబూబ్‌నగర్ రూరల్:** మహబూబ్‌నగర్ పట్టణంలోని ఎర్రసత్యం చౌరస్తాలో చిన్నారులు ప్రతిష్ఠించిన వినాయక నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయకుడి ముందు చిన్నారులు పాటలకు అనుగుణంగా చేసిన నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం వినాయకుడిని పట్టణ సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు.



### 23 మందికి సెల్‌ఫోన్స్ అప్పగింత

**మహబూబ్‌నగర్ క్రైం:** కొత్తగా వచ్చిన సాంకేతిక పద్ధతి ఆధారంగా చోరీలకు గురైన సెల్‌ఫోన్‌లను త్వరగా గుర్తించి బాధితులకు అప్పగిస్తున్నామని టూటౌన్ సీఐ ఇజాజుద్దీన్ తెలిపారు. టూటౌన్ పరిధిలో అపహరణకు గురైన, పలు సందర్భాల్లో బాధితులు జారవిడుచుకున్న 23 సెల్‌ఫోన్లను రికవరీ చేసినట్లు వివరించారు. ఈమేరకు బాధితులకు మంగళవారం స్టేషన్‌లో అప్పగించారు.

### స్నేహితుడి కుటుంబానికి సాయం



**అడ్డాకుల:** మండల కేంద్రానికి చెందిన మునగల రవి(27) గత నెల 23న కాటవరం గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తనతో పాటు పదో తరగతి చదివిన మిత్రులు బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. అందరు కలిసి సుమారు రూ.50,400లను సేకరించారు. వాటిని మంగళవారం అడ్డాకుల పోస్టాఫీసులో రవి భార్య, కుమారుడి పేరుపై డిపాజిట్ చేశారు. వాటికి సంబంధించిన పత్రాలను రవి భార్యకు అందజేశారు. పవన్‌కుమార్ యాదవ్, సురేందర్, రాఘవేంద్ర, శివకృష్ణ, విజయ్, శశికళ, ఏసమ్మ, అనురాధ, అశోక్, రాజు, ప్రియాంక తదితరులు ఉన్నారు.

### ఎమ్మెల్యేకు పరామర్శ



**చిన్నచింతకుంట:** ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి తండ్రి కృష్టారెడ్డి వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, మాజీ మంత్రి రావుల చంద్రశేఖర్‌రెడ్డి, బీజేపీ నాయకులు డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి తదితరులు మంగళవారం దమగ్నాపురం విచ్చేశారు. కృష్టారెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

### వరద బాధితులకు చేయూతనిద్దాం



**జడ్చర్ల టౌన్:** వరద బాధితులకు చేయూతనిద్దామని మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ పిలుపునిచ్చారు. మంగళవారం మున్సిపల్ శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో వరద బాధితులకోసం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరదలు వచ్చి చాలామంది నిరాశ్రయులయ్యారని, వారందరికీ తోడ్పాటుగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విరాళాలు సేకరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్మికులు విద్యాసాగర్, యాదయ్య, యాదమ్మ, ఇందిరమ్మ, స్వరూప, అంజమ్మ, లక్ష్మి, లక్ష్మమ్మ, బాలమ్మ, బెల్లం జయమ్మ, పట్టణ కమిటీ అధ్యక్షుడు మహేష్ పాల్గొన్నారు.

### రాచాలలో సరస్వతిదేవి బోనాలు



**అడ్డాకుల:** రాచాలలో మంగళవారం సాయంత్రం సరస్వతిదేవి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను సిద్ధం చేసుకుని ఊరేగింపు చేపట్టారు. ఆలయానికి వెళ్లి అక్కడ ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేశారు. తర్వాత అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుపతయ్య, చక్రపాణిరెడ్డి, రవీందర్‌రెడ్డి, రాము, బొక్క శ్రీను, జగన్, మురళి, నరహరి ఉన్నారు.

### రుణమాఫీ చేయండి

**జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్):** రైతులకు ప్రభుత్వం రేషన్ కార్డులతో ఎలాంటి సంబంధం లేకుండా రుణమాఫీ చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా సమన్వయ కర్త బిచ్చారెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రేషన్‌కార్డు లింకు పెట్టడంతో చాలామంది పేద రైతులకు రుణాలు మాఫీ కావడం లేదని.. దీంతో వారు కష్టాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దేశానికి అన్నం పెట్టే రైతులకు ఎలాంటి నిబంధనలు పెట్టకుండా రుణమాఫీ చేయాల్సిన అవసరం ఉందన్నారు.



# ధీర వనిత చాకలి ఐలమ్మ



మాట్లాడుతున్న జీటీ కృష్ణ



ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

**సాక్షినెట్‌వర్క్:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ధీర వనిత చాకలి ఐలమ్మ అని నేషనల్ దోబీ జాతీయ కన్వీనర్ శ్రీనివాసులు, పండుగ సాయన్న సామాజిక సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు జీటీ కృష్ణ ముదిరాజ్ అన్నారు. మంగళవారం ధర్మాపూర్ రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజు అధ్యక్షతన ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. జిల్లాకేంద్రంలోని కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్, రాజు, శేఖర్, లక్ష్మణ్, పవన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.
పాలమూరు యూనివర్సిటీలో పలువురు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.
మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.
మహ్మదాబాద్ మండల పరిధిలో రజకసంఘం నాయకుడు రాముడు, బీజేపీ మండల అధ్యక్షుడు కృష్ణ, నాయకులు అనంతయ్యగుప్త, పాల్గొన్నారు.
దేవరకద్ర మండల కేంద్రంలోని రజకవాడలో నాయకులు మైబు, నాగరాజు, సతీష్‌కుమార్, రాజు, యాదమ్మ, లలిత, మంగమ్మ పాల్గొన్నారు. కందూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు తోట శ్రీహరి, రజక సంఘం అధ్యక్షుడు స్టార్ శ్రీను, గ్రామస్తులు ఉన్నారు.
గండేడ్ మండలంలో రజక సంఘం అధ్యక్షుడు శీనయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాములు, వెంకట్‌రాములు, వెన్నాచేడ్ నందు, సాయప్ప, లక్ష్మయ్య , కృష్ణయ్య, శేఖర్, సాయి పాల్గొన్నారు. అన్నాసాగర్‌లో సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా ఉపాధ్యక్షుడు వి.కురుమూర్తి పాల్గొన్నారు.

**స్ఫూర్తి ప్రదాత ఐలమ్మ**

**జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్):** భూమి కోసం, భుక్తి కోసం తన పోరాటమని చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని.. ఆమె స్ఫూర్తి ప్రదాత అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో ఉన్న గ్రీన్ బెల్టులో ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, వైస్ చైర్మన్ గణేష్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న పాల్గొన్నారు.



మహ్మదాబాద్‌లో..



కందూర్‌లో ..



దేవరకద్రలో..

### పంటల పరిశీలన

**అడ్డాకుల:** మండలంలోని కాటవరం శివారులో దెబ్బతిన్న పంటలను ఏఈఓ సాయి ప్రీతి మంగళవారం పరిశీలించారు. వర్షాలకు నీట మునిగి దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించి రైతులు సామేలు, ఆనందంతో మాట్లాడారు. పంట నష్టం వివరాలు నమోదు చేసుకుని వాటిని ఉన్నతాధికారులకు పంపిస్తామని వివరించారు.